# ★ కళ్ళజోడు ★

రాజా

చిన్నప్పటినుంచీ కూడానాకు కళ్ళదోషంఉన్నదే పన్నెండో యేటే మాఫామిలీ డాక్టరుగారు నాకు షార్టుసైట్ ఉందని చెప్పడం వలన కళ్ళజోడు తగిలించాను. మాస్నేహితులూ బంధుమిత్రులూ అంతాకూడా, "ఒరే, కళ్ళజోడు నీమొహానికి సరి పడదు, నువ్వుకళ్ళజోడెట్టుకుంటే వట్టి చవట లాగ వున్నావు" అనేవారు నిర్మొహమాటంగా. నాకిల్లాగ అనిపించుకోడం బొత్తిగా యిష్టంలేదు కాని "కళ్ళజోడొస్తేగాక, నాకుమంచి తెలివితేట లున్నాయి దాంతోనే సంతృప్తి పడదాం." అని నన్ను నేనేసమాధాన పర్చుకున్నాను.

కొద్దిరోజుల తరవాతనేను నాగత జీవితాన్ని విమర్శించు కోవలసివచ్చింది. ఉపెళ్ళి టయిము అని వేరే చెప్పక్కర్లేదు. నేనుచక్కగా ముస్తాబై పెళ్ళికూతుర్ని చూడడానికి తయారయ్యాను నేను వెళ్ళడానికి ఇంక సిద్ధంగా వుండగా మాచెల్లి పరుగెత్తుకుని వచ్చి చెవులో ర హ స్యం గా, "ఏమిటన్నయ్యా, నీకేమన్నా మతి పోయిందా ఏమిటి? నువ్వాదిక్కుమాలిన కళ్ళజోడు పెట్టు కుని వచ్చావంటే పిల్లతరపు వాళ్ళు నిన్నువొట్టి తెలివి తక్కువ దద్దమ్మ కింద కట్టేస్తారు. తెలిసిందా?" అని చెప్పింది.

"అయితే నేనుకళ్ళజోడులేకుండా అమ్మాయిని చూడ్డం ఎలాగా?" అనినేనడిగాను

"మరేం ఫర్వాలేదు నీబదులు నేనేచూసి పెడతాను ఆ అమ్మాయిని. బుద్ధిమంతు డిలాకళ్ళ జోడు తీసేసిరా, పోదాం" అనిలోపలికి వెళ్ళింది.

పెళ్లి బాగానే సలక్షణంగానే జరిగింది. అదృష్ట వశాత్తూ మా చెల్లాయికి నచ్చిన పిల్లేతర్వాత కళ్ళ జోడు ద్వారా చూస్తే నా క్కూడా నచ్చింది. మాసంసారం సాఫీగానే సాగింది.

అయితే మాజీవితంలో ఒకసారి మాత్రం తుఫాను రేగింది. దానికంతకీ కూడా మూల కారణం మూర్తి. వాడు నాపాతస్నేహితుడే

"ఒరే, నువ్వు నీజీవితం అంతా ఎందుకు వృథాపుచ్చుతున్నావు? ఆకళ్ళజోడు పెట్టుకుని నువ్వు చాలా బాధాకరమయిన జీవితం గడుపుతూ ఉండి ఉంటావు" అన్నాడు

"నేను పూర్తిగా సంతోషంగానే జీవితంగడు పుతున్నాను. నాకేకొరతా లేదు." అన్నానునేను.

"అవున్లే నీసంగతి నీకెలాగా తెలుస్తుంది మరి నేనీ మధ్య సైకాలజీమీద కొన్నిపుస్తకాలు చదివాను" అంటూ లంకించుకొన్నాడు.

"ఆహాఁ, అలాగా, నేనువెళ్లొస్తా" అని నేను పోబోతూవుంటే వాడడ్డుపడి, "ఇదిగో నీకంతా ప్రత్యక్షంగా నిరూపిస్తాను. నువ్వు చాలా సంతోషంగా వుంటున్నానను కుంటున్నావుకాదూ? నేనూ అలాగే అనుకుంటున్నాను. కాని ఇందులో అంతా పట్టిభ్రమ నిజంగా సంతోషంగా ఉండ డానికీ, సంతోషంగా వున్నానని అనుకోడానికీ శతసహస్రం తేడావుంది, ఇలాగుండు నేను పైకి సంతోషంగా కనిపిస్తున్నాను కాదూ?"

పీడిలాగ ఒకపట్టున వదలిపెట్టే ఘటంకాదని చెప్పి, పీడవదల్చు కుందామనే ఉద్దేశంతో, "నువ్వు పైకి చాలాదుఃఖ కరమైన జీవితాన్ని యీడుస్తున్నట్టు తోస్తోంది" అన్నాను.

నేననుకున్నట్టు వాడువదల్లేదు. మరీ జీళ్ళ పాకం లాగ పట్టుకుని, "ఆఁ! ఇప్పుడు పూర్తి గాదారికివోయావు, నాసిద్ధాంతం ఇప్పుడు ఋజువు చేస్తాను, నేనుదుఃఖంగా వున్నానని చెప్పడంలోనే లో ని ఆ లో చ న లన్నీ బ య ట పె ట్టు

కున్నావు ఇప్పుడైనా తెలుసుకున్నావా నీసంగతి" అన్నాడు. నేనేలాగయితే నేంవాణ్ణి తప్పించుకొని ఇంట్లో ఆడవాళ్ళు కనిపెట్టుకుంటారు కూర కోసం అనిచెప్పి, కూరలుచ్చుకొని యింటికి వెళ్ళబోయేలోగా, మూర్తి అంతదూరం పరుగెత్తుకొనివచ్చి, "ఈ కళ్ళజోడు తీసెయ్యి ఈపుస్తకం చదువు. ఇకనువ్వు సుఖంగా వుంటావు" అనిచెప్పి, ఆశీర్వదించినంత పనిచేసి, నిష్క్రమించాడు.

ఆరాత్రే, మా ఆవిడబాగా నిద్రపోయిందని ధృఢం అయినాక పుస్తకం చదవడం ఆరంభించాను. చాలా యింటరెష్టింగా వుంది. అందులో కళ్ళ దృష్టి బాగుపడ్డానికి మూడు మార్గాలు సూచించాడు.

(1) కళ్ళజోడు తీసెయ్యడం
(2) వీలయి నప్పుడెల్లా విశ్రాంతి తీసుకోడం
(3) కళ్ళకి వ్యాయామం

మర్నాడు ప్రొద్దున్నుంచీ యివన్నీ అచరణలో పెడదా మనుకున్నాను. మర్నాడు అఫీసు వేళకి కళ్ళజోడు తీసేసి బయలుదేరాను. ఇంతలోనే మా ఆవిడ ప్రత్యక్షమై "ఎంతమతిమరుపండీ మీకు! కళ్ళజోడే మర్చిపోతారు!" అని చెప్పి పొడిచింది. ఆవిడ కీసంగతంతా చెప్పడం యిష్టం లేక, జేబులోంచి ఆకళ్ళజోడు తీసి పెట్టుకుని ఆఫీసుకి బయలుదేరాను మా ఆవిడ కనుచూపు మేరదాటి పోగానే కళ్ళజోడు తీసేసితిరిగి జేబులో పెట్టాను. నాకిప్పుడు మూర్తిచెప్పినట్లు సంతోషంగా నేవుంది.

సాయంత్రం ఇంటికొచ్చేటప్పుడు ఆ పుస్తకంలో చెప్పిన ప్రకారం ఎచ్చటి చెట్లు చూస్తూ కళ్ళజోడు లేకుండానే యింటికి వచ్చాను. యిదిచూసి మా ఆవిడ, "యిదేం విడ్డూరమండీ? ఆఫీసులో కళ్ళజోడు మర్చిపోయి వచ్చారు కావును" అని బుగ్గలు నొక్కుకుంది. నేనువెంటనే ఆవిడని సంతోషపెట్ట సానికిని కళ్ళజోడు యధాస్థానంలో తగిలించాను.

మళ్లా ఆవిడ రాత్రి బాగానిద్రపోయిందని తెలియగానే నేనుప్రక్కమీంచి లేచి, కళ్ళకి వ్యాయామం చెయ్యటం ఆరంభించాను కళ్లు గిరగిరా త్రిప్పటం శీర్షాసనం యిత్యాదులు పుస్తకంలో పద్ధతిని ఆచరించాను ఈ గోలంతాచూసి ఆవిడ ఎక్కడ ఖంగారు పడుతుందోనని మధ్యమధ్య బిక్కు బిక్కు మంటూ ఆవిడకేసి చూస్తూండే వాణ్ణికూడా

నెల్లాళ్లు గడచిం . నేను నాకళ్ళ విషయంలో అభివృద్ధిని చూపించాను నేనువిశ్రాంతి కోసం పగటి పూట తీరికైనప్పుడల్లా పడుకునేవాణ్ణి యిదంతా చూసి మా ఆవిడ ఖంగారుగా "ఏమండీ, ఒంట్లో బాగాలేదావేమిటి"? అని అడుగుతుండేది యిదంతా నాకళ్ళ జోడు తీసెయ్యడానికి చేసే ప్రయత్నాలని ఆవిడకి యిసుమంతయినా తెలియదు పాపం.

మూడు నాలుగునెల్లు గడిచాయి ఎలాగయితేనేం, నాశ్రమ ఫలించింది నాకళ్ళిప్పుడు మంచి కాంతిగా అయ్యాయి. నేనిప్పుడు మునుపటికంటే బాగా ఆరోగ్యంగా వున్నానని ఒకసారి మా ఆవిడే అంది.

ఒకరాత్రివేళ నేను మామూలు ప్రకారం నాకళ్ళ దృష్టిముక్కు మీదికి కేంద్రీకరించి గుడ్లు పైకివచ్చేట్టుగా చేసి, తలక్రిందుగా ఆసనం వేస్తున్నాను యింతలో హఠాత్తుగా మా ఆవిడ లేచి, నన్నాభంగిమలో చూసి, భయంతో కెవ్వుమని కేకేసి, వంటయింట్లోకి వెళ్ళిపోయి, తలుపు వేసుకుంది. నేను బయటినించి అప్పుడు ఎంతంతో నన్నిన్ని విధాల సముదాయించాను గాని లాభం కించిత్తూ లేకపోయింది.

మర్నాడు తెల్లారగట్ట నాతో ఒక్కముక్కైనా చెప్పకుండా మా ఆవిడ పుట్టింటికి ఉడాయించింది

మర్నాడు నేనేనోపి పొట్టుచూసి, చెయ్యాక్ ముక్కూ, కాల్చుకుని ఏదోరెండు మెతుకులు

తిన్నానని పించుకుని ఆఫీసుకి వదింటికి బయలుదేరుతూండగా, మామాగారు యిద్దరు రౌడీల్లాంటివాళ్ళతో హాజరయ్యారు, వాళ్ళచేతుల్లో లాఠీలున్నాయి. నేను మామ గార్ని ఆహ్వానించి "కాస్సేపు కూర్చోండి. కాఫీతెప్పిస్తా" అన్నాను కాని మామగారు నాతోనసేమిరా మాట్లాడలేదు ఆరౌడీలతో ఆయన అన్నమాటలు నాకుకూడా వినిపించాయి "చూడండి. వీడెంత మోసకారో! అంతే లెద్దురూ పిచ్చివాళ్ళంతా ఆలానే ఉంటారు మంచివాళ్ళని మోసంచెయ్యడానికి ఎన్నెన్నో ప్రయత్నాలు చేస్తూంటారు. " అన్నాడు
నాకు ఒళ్ళుమండి, "ఎవడునాకు పిచ్చిఅనేది ?" అని అరిచాను.

మామామగారు ఈప్రశ్న వినిపించు కోలేదు వినిపించుకున్నా జవాబు చెప్పదగ్గ ప్రశ్నగా తలచలేదు. పైగా వాళ్ళతో అన్నాడు "చూశారా వీడెల్లాగా గుడ్లు మిటకరిస్తున్నాడో! ఆదేగుర్తు పిచ్చి యెక్కిందన డానికి. మాఅమ్మాయి చెప్పినదంతా అక్షరాలానిజం " అన్నాడు.

నేనింక భరించలేక పోయాను, "ఇదిగో మీ సంగతేదో మీరు చూసుకోక, యితరుల సంతిలో జోక్యం కలగజేసు కున్నారంటే, మిమ్మల్ని బయటికి గెంటించ వలసివస్తుంది" అన్నాను.

వీళ్ళకి నేను పిచ్చివాణ్ణి కానని ఎలాగా బుజువుచేసుకోడమో అని ఆలోచించే లోగానే. ఆరౌడీలిద్దరూ నా చెరోరెక్కా పుచ్చుకున్నారు మామామగారు, "ఆం! ఇంకవాణ్ణి వదలి పెట్టవద్దు నేనువెళ్ళి చేంతాడు తెస్తాను " అన్నారు

నాచేతులూ, కాళ్లూ ఇప్పుడు బాగాకట్టేశారు. నా అసహాయత చూసుకునీ, వాళ్ళ పిచ్చితనాన్ని చూసీ నాకునిజంగా పిచ్చెత్తినట్టయి పోయి ఒక చేసవ్వడం మొదలు పెట్టాను. మా మామగార్కి ఇప్పుడు నేను పిచ్చాణ్ణని బాగాధృఢమైంది

వాళ్లు నన్నాస్థితిలో వదలిపెట్టి ప్రక్కగదిలో కాస్సేపు ఏదో గూడు పుఠాణీ జరిపారు. నేను మళ్లీ చూసేసరికి వాళ్ళిద్దరూ వచ్చారు మా మామగారు మాత్రం రాలేదు వాళ్ళల్లో ఒకడు లాఠీ ఎత్తాడు నాకుఒళ్లుమండి "ఎమిట్రా సంగతి ? ఎంచేస్తావు ? చంపుతావా ? చంపు " అన్నాను. వాడు పకపకానవ్వి లాఠీ చెళ్లుమనిపించాడు నేనుస్పృహ తప్పిపడ్డాను

నేను తెలివివచ్చి చూసేసరికి మా ఆవిడ నాప్రక్కనేఉంది. "మీరింతట్నుంచి ఎప్పుడూ కాళ్ళ గోడు పెట్టుకుంటారుకాదూ " అని బుజ్జగిస్తూ అడిగింది. "ఓ, తప్పకుండా" అన్నాను.

ఆమె అక్కడే నిల్చున్న తన తండ్రినీ, ఆరౌడీల్ని వెళ్ళమని సంజ్ఞచేసి, వాళ్ళువెళ్ళగానే రహస్యంగా అడిగింది.

" మీరింకెప్పుడూ పుస్తకం తలక్రిందుగా చదవరుగదా"

ఆశ్చర్యంగా అడిగాను "ఎవరుచెప్పారు ఆలాగని ?"

"నేనే ఒకరోజు మీరలాగ చదువుతూండగా చూశాను ఇంక నిన్నటి భయంకర దృశ్యం కూడా చూశానుగదా, " అని కంట తడిపెట్టుకుంది.

ఇంక ఆవిడకి సంగతంతా చెప్పడం అనవసరం. చెప్పినా నమ్మదు. అంతా కట్టుకథ అంటుంది పుస్తకం తలక్రిందుగా చదవడం కళ్లకి మంచి వ్యాయామం అని ఆవిడ గుర్తించలేకపోడం అనేది చాలా శోచనీయం.